క్లుప్తంగా

పోలీసుల తనిఖీలు



తనిఖీ చేస్తున్న ఏసీపీ రెహమాన్, సిబ్బంది

తల్లాడ/ముదిగొండ: ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో మండలంలోని రెడ్డిగూడెం స్టేజీ సమీపంలో జాతీయ రహదారిలో వచ్చే పోయే వాహనాలను గురువారం వైరా ఏసీపీ రెహమాన్ తనిఖీ చేశారు. అదే విధంగా ముదిగొండలోని వల్లభిలో అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును ఖమ్మంరూరల్ ఏసీపీ బస్వారెడ్డి తనిఖీలు చేపట్టారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పి.సురేష్, తల్లాడ పోలీసులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీలో చేరిక

కొణిజర్ల: మండలంలోని తుమ్మలపల్లికి చెందిన 40 మంది ఆటో డ్రైవర్లు గురువారం ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్‌లో చేరారు. ఖమ్మం నగరంలోని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి యూనియన్‌లో చేరిన వారందరికీ గుర్తింపు కార్డులు అందజేసి యూనియన్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. కిమ్స్ ఆస్పత్రి నుంచి 50శాతం రాయితీతో కూడిన హెల్త్‌కార్డులు, ఖాకీ చొక్కాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ ఉపాధ్యక్షుడు బొర్రా రాజశేఖర్, ఐఎన్‌టీయూసీ నాయకులు సరాల నరేష్, బండారు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జేవీఆర్ కళాశాలలో అమృత్ కలశయాత్ర

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యాన గురువారం భారత ప్రభుత్వం చేపట్టిన అమృత కలశయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ స్వేచ్ఛ, పురోగతి, ప్రయాణాన్ని భూమితో అనుసంధానం చేయటం ద్వారా వీరులను గౌరవించటం ద్వారా దేశ ప్రతిష్టాత్మకమైన వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రాం అధికారి బంగారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శిథిల భవనం కూల్చివేత



ముదిగొండలో శిథిలమైన సొసైటీ భవనాన్ని కూల్చివేస్తున్న దృశ్యం

ముదిగొండ: ముదిగొండలో నూతన సొసైటీ భవనం నిర్మాణం చేపట్టడానికి శిథిలావస్థలో ఉన్న భవనాన్ని గురువారం తొలగించారు. దాదాపు 60ఏళ్ల క్రితం నిర్మించిన సొసైటీ భవనం శిథిలావస్థకు చేరడంతో ఆ భవనాన్ని జేసీబీ ద్వారా కూల్చివేశారు. సొసైటీ నూతన భవన నిర్మాణానికి రూ.58 లక్షలు మంజూరు అయ్యాయని ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి తెలిపారు. నూతన భవనంతో పాటు 500మెట్రిక్ టన్నుల ఎరువుల గోడౌన్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఈఓ కె.వెంకటరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్‌కు వినతి

సత్తుపల్లిటౌన్: బస్సు సమయాలు మార్చాలని, విద్యార్థులను అనుకూలమైన సమయంలో బస్సులు నడపాలని సత్తుపల్లి ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ విజయశ్రీకి గురువారం ఎస్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో విద్యార్థులు వినతిపత్రం అందించారు. దీనికి సానుకూలంగా స్పందించి వెంటనే బస్సు సమయాలు మారుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌యూఐ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు అర్వపల్లి సందీప్‌గౌడ్, సత్తుపల్లి జిల్లా సాధన విద్యార్థి జేఏసీ కన్వీనర్ జొన్నలగడ్డ రాజులు మాట్లాడుతూ.. సత్తుపల్లి ఆర్టీసీ డిపో పరిధిలోని శంభునిగూడెం, అన్నపురెడ్డిపల్లి, కొత్తగూడెం ప్రాంతాల నుంచి ఉదయం చాలా తొందరగా వచ్చిన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌యూఐ మండల సెక్రటరీ ప్రకాంత్‌రెడ్డి, మండల జనరల్ సెక్రటరీ గోవర్ధన్, సాయికుమార్, తేజ, మోబిన్, నవంత్, హేమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లో శ్రీసాయిబాబా ఆలయాల్లో గురువారం బాబా విగ్రహాలకు శాస్త్రోక్తంగా అర్చకులు పూజలు చేశారు. బాబాకి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. మండలకేంద్రంలోని సాయి ఆలయంలో ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కంచర్ల వెంకటస్వామి, తదితరులు ఉన్నారు.

బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ పర్వదినాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయినులు, విద్యార్థినులు గురువారం ఆట పాటలతో సందడి చేశారు. పాఠశాల ఆవరణలో భారీ బతుకమ్మ ఏర్పాటు చేశారు. విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం విద్యార్థులకు బతుకమ్మ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఎర్రుపాలెం: అయ్యవారిగూడెం పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు



వైరా: న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో బతుకమ్మల వద్ద ఆడిపాడుతున్న విద్యార్థినులు



వేంసూరు: మొద్దులగూడెం వివేకానంద విద్యాలయంలో..



వైరారూరల్: బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



సత్తుపల్లిరూరల్: కేపీఆర్ గౌతమ్ పాఠశాలలో..



ఏన్కూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



తల్లాడ: అన్నారుగూడెం పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయినులు, విద్యార్థినులు



వైరా: మేరీ ఇమ్మాక్యులేట్ పాఠశాలలో బతుకమ్మలతో ఉపాధ్యాయినులు, విద్యార్థినులు



మధిర: భరత్ విద్యాసంస్థలో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్న శీలం విద్యాలత వెంకటరెడ్డి

ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేస్తాం

చింతకాని: తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేస్తామని సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మండలంలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో తిమ్మినేనిపాలెం, తిరుమలాపురం గ్రామాలకు చెందిన పలు పార్టీ కార్యకర్తలు భట్టి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రాష్ట్ర సంపదను ప్రజలకు పంచేందుకే ఆరు గ్యారంటీలను ప్రకటించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో భట్టి విక్రమార్క

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, మండల నాయకులు కూరపాటి కిషోర్, మడుపల్లి బాస్కర్, కొప్పుల గోవిందరావు, కన్నెబోయిన గోపి, నాగార్జున్, శ్రీనివాసరావు, నబీ, బస్వయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పథకాలపై విస్తృత ప్రచారం



సత్తుపల్లిరూరల్: గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సత్తుపల్లిరూరల్/కల్లూరురూరల్: గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా.. మండలంలోని కాకర్లపల్లి, రుద్రాక్షపల్లి, పట్టణంలోని ఎన్టీఆర్ లలో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు హామీల గ్యారెంటీ కార్డులను గురువారం ఇంటింటికీ పంపిణీ చేశారు. అదే విధంగా కల్లూరు మండలంలోని బోడుమల్లిలో.. రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ కొండూరి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు శివవేణు, కొర్రపాటి సాల్మన్‌రాజులు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలని, అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన ఆరు హామీలు నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ల అప్పారావు, హలావత్ వెంకటేశ్వర్లు, కాలం కృష్ణ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కుమారి, సరోజిని, మున్వర్ హుస్సేన్, ఎంపీటీసీ హలావత్ నాగజ్యోతి, రాజేష్, శ్రీను, కోటేశ్వరరావు, భూపతిరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్, ఆదిశేషగిరిరావు, నాగేశ్వరరావు, సర్వేశ్వరరావు, మధు, నజీర్, నాగుల్‌మీరా, సర్దార్, టి.వి.వెంకటేశ్వరరావు, అబ్బులు, చెన్నారావు దుర్గాప్రసాద్, పీసీసీ సభ్యుడు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, నాయకులు భాస్కర్‌రావు, బినాగ్యా, పంతులు, పినరేంద్ర, బిరాములు, రాందాస్, భాస్కర్, శివ తదితరులు పాల్గొన్నారు.

దళితబాంధవుడు కేసీఆర్



పార్టీలో చేరిన వారితో జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్, తదితరులు

బోనకల్: సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా దళితబంధు ప్రవేశపెట్టి దళిత బాంధవుడిలా నిలిచారని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. అభివృద్ధిని చూసే ప్రజలు పార్టీలో చేరుతున్నారన్నారు. గురువారం మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో వివిధ పార్టీల నుంచి 40కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరాయి. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బందం శ్రీను, మండలాధ్యక్షుడు చేబ్రోలు మల్లిఖార్జున్, రైతుబంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్, పారా ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మధిరలో నీలిజెండా ఎగరడం ఖాయం



సమావేశంలో మాట్లాడుతున్న శారద

ముదిగొండ: మధిరలో నీలి జెండా ఎగరడం ఖాయమని బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ చెరుకుపల్లి శారధ అన్నారు. ముదిగొండలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మధిర నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, జెడ్పీచైర్మన్ కమల్‌రాజ్‌లు విఫలమయ్యారని ఆరోపించారు. బహుజనుల బతుకులు మారాలంటే బహుజనుల పార్టీకి ఓటు వేయాలన్నారు. సమావేశంలో బీఎస్పీ మధిర అసెంబ్లీ ఇన్‌చార్జ్ పీసీ వీరస్వామి, జిల్లా ఇన్‌చార్జ్ మట్టె గురుమూర్తి, రాష్ట్ర కార్యదర్శి సూరపల్లి మాధవరావు, మండల నాయకులు ఎస్‌కే ఖరీం, నాయకులు రాయబారపు విక్రమ్ పాల్గొన్నారు.

'యుద్ధభేరి' సభను జయప్రదం చేయండి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

వైరారూరల్: నవంబర్ 23న హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మాదిగల యుద్ధభేరి సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లంక వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని కేజీ సిరిపురం గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని నమ్మించి కేంద్ర ప్రభుత్వం ఎస్సీలను మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పడిశాల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఐనాల కనకరత్నం, నారపోగు నరసింహారావు, నవీన్, సుధాకర్, నాగకృష్ణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్లూరురూరల్: కుర్నవల్లి ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా పెద్దకోరుకొండి, మిట్టపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని పెద్ద కోరుకొండి, చెన్నూరు, రావికంపాడు, లింగాల, ఎర్రబోయినపల్లి, చిన్న కోరుకొండి, పోచారం, తెలగారం, మర్లపాడు, వెన్నవల్లి, తాళ్లూరు, వెంకటాపురం, యజ్ఞ నారాయణపురం, ఓబులరావు బంజర, ముచ్చారం, విశ్వానాథపురం, పాయపూర్ గ్రామాల్లో శుక్రవారం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ తెలిపారు.

కిక్కిరిసిన మీసేవా కేంద్రాలు



సత్తుపల్లిలో దరఖాస్తుదారులతో కిక్కిరిసిన మీ సేవా కేంద్రం

సత్తుపల్లిటౌన్: దళితబంధు పథకం సత్తుపల్లి నియోజకవర్గానికి ప్రత్యేకంగా మంజూరు చేయటంతో ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ధృవపత్రాల కోసం మీ సేవా కేంద్రాలు దరఖాస్తు దారులతో కిటకిటలాడుతున్నాయి. కేంద్రాలు తెరవక ముందే పడిగాపులుపడుతూ బారులుతీరుతున్నారు. కులం, ఆధాయం ధ్రువీకరణ పత్రాలు ఆదివారంలోగా అధికారులకు సమర్పించాల్సి ఉండటంతో ఆయా ధృవపత్రాల కోసం మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకొని తహసీల్‌కు పరుగులు పెడుతున్నారు. దీంతో మీ సేవా కేంద్రాలు కిక్కిరిసిపోతున్నాయి.

భారతి మృతికి సంతాపం

బోనకల్: మండలంలోని చిరునోముల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరావు తల్లి భారతి ఇటీవల మృతి చెందగా గురువారం దశదిన కర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బందం శ్రీనివాసరావు, ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ సత్యనారాయన, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారి సింహాద్రి యాదవ్, తన్నీరు రవి, చీకటి రాంబాబు, చేబ్రోలు మల్లిఖార్జున్‌లు.. భారతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు మోదుగుల నాగేశ్వరావు, కొండల్‌రావును పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు, పలకలు



అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు, పలకలు అందించిన దృశ్యం

కల్లూరురూరల్: మండలంలోని చంద్రుపట్ల అంగన్‌వాడీ కేంద్రానికి టీచర్ కృష్ణవేణి 15కుర్చీలు, 10 పలకలు గురువారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్, సీడీపీఓ కృష్ణకుమారి, సూపర్‌వైజర్లు సుజాత, ఏసీడీపీఓ రత్తమ్మ, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, యశోద తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

వేంసూరు: అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లోనూ కేసీఆర్‌ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. గురువారం మండలంలోని కుంచపర్తి, భీరపల్లి, గూడురు, కల్లురుగూడెం, రాయుడుపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అభ్యర్థిగా శక్తివంచన లేకుండా పనిచేశానని.. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే.. సత్తుపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. దళితబంధుపై కూడా కొందరు తప్పుడు ప్రచారలు చేస్తున్నారు. వాటిని నమ్మొద్దని, నవంబర్ 1న కల్లురు షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభలో దళితబంధుపై స్పష్టత ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, మందపాటి శ్రీలక్ష్మి, సత్యనారాయణరెడ్డి, దొడ్డ వెంకటకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, గొర్ల శ్రీనివాసరెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, నర్సరెడ్డి, శంకర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, నాయకులు

బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

కారేపల్లి: సీఎం కేసీఆర్ మూడోసారి అధికారంలోకి తెచ్చేందుకు ప్రతిఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ అన్నారు. కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ అధ్యక్షతన గురువారం బూత్ కమిటీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బూత్ కమిటీ సభ్యులు సైనికుల్లా పనిచేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాకు కరేపల్లి మండలం పురిటిగడ్డ లాంటిదన్నారు. గత ఎన్నికల్లో 2 వేల ఓట్ల మెజార్టీతో గెలిచానని, ఈ సారి.. పదివేల ఓట్ల మెజార్టీ సాధించాలన్నారు. అనంతరం బూత్ కమిటీ సభ్యులకు ఓటర్ల జాబితా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వాంకుడోతు జగన్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, నాయకులు హన్మకొండ రమేష్, ఉన్నం వీరేందర్, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ, అడ్డగోడ ఐలయ్య, దుగ్గినేని శ్రీనివాసరావు, ఎండీ హనీఫ్, నర్సింగ్ శ్రీనివాసరావు, బానోత్ పద్మావతి, వల్లభనేని గురవయ్య, రాంబాబు, శ్రీనివాసరావు, గౌసుద్దీన్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బానోత్ మదన్‌లాల్

ఘనంగా పడిపూజ మహోత్సవం

కన్నుల పండువగా అయ్యప్ప స్వామికి అభిషేకం, పదునెట్టాంబడి

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో బుధవారం రాత్రి అయ్యప్ప పడిపూజ మహోత్సవం వైభవంగా జరిగింది. అన్నారుగూడెంకు చెందిన గురుస్వామి పిన్ని కృష్ణయ్య 18వ పడి సందర్భంగా పడిపూజ మహోత్సవం జరిగింది. సత్తుపల్లి అయ్యప్ప స్వామి దేవాలయం గౌరవాధ్యక్షులు ద్రోణంరాజు మల్లిఖార్జున శర్మ, పల్నాడు జిల్లా నరసరావుపేట గ్రామానికి చెందిన కుమార్ గురుస్వామిల పర్యవేక్షణలో 18 మెట్లు నిర్మించి జ్యోతి వెలిగించారు. అన్నారగూడెం అర్చకులు అనిపెద్ది సుబ్రమణ్యస్వామి, వైరా అయ్యప్ప స్వామి దేవాలయం అర్చకులు తీర్థం రామక్రిష్ణ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొమరాజు రాము స్వామి పొన్నుకర్ర బహుకరించారు. తల్లాడ మండలంలోని పలు గ్రామాలతో పాటు కల్లూరు, పెనుబల్లి, వైరా, జులూరుపాడు, కొణిజర్ల, ఏన్కూరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాలదారులు హాజరయ్యారు.



అన్నారుగూడెంలో పడిపూజ మహోత్సవానికి హాజరైన అయ్యప్ప మాలధారులు


పశువులకు టీకాలు వేయించాలి

చింతకాని: పశువులకు ఆయా కాలాల్లో వచ్చే వ్యాధుల నుంచి సంరక్షించుకునేందుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ రామ్‌జీ తెలిపారు. మండలంలోని నాగిలిగొండ గ్రామంలో తెలంగాణ పశుసంవర్థక శాఖ వైరా వారి ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు సోకే వ్యాధుల గురించి యజమానులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యాధుల నివారణకు సకాలంలో టీకాలను వేయించాలన్నారు. వైద్య శిబిరంలో పశువులకు గర్భకోశ వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చాట్ల సురేష్, ఉపసర్పంచ్ మధుసూదన్‌రావు, ఎంపీటీసీ సభ్యులు భగవాన్, పశుగణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్లు రాగిణి, మోత్కూరి వెంకటేశ్వరరావు, గోపాలమిత్రలు వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, రవి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



పశువైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

15 నుంచి ఆలయ వార్షికోత్సవం



బుగ్గపాడు గ్రామంలోని శ్రీకనకదుర్గాదేవి ఆలయం

సత్తుపల్లిరూరల్: మండలంలోని బుగ్గపాడు గ్రామంలో గల శ్రీకనకదుర్గాదేవి ఆలయం 38వ వార్షికోత్స వేడుకలు, దసరా ఉత్సవాలు ఈ నెల 15 నుంచి 24 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకుడు యార్లగడ్డ ఆనంద్ తెలిపారు. 15వ తేదీన దుర్గాభవాని నవరాత్రి దీక్ష మాలాధారణ, బతుకమ్మ వేడుకలు, 19న అష్టలక్ష్మి కుంకుమపూజ, 20న విద్యార్థులచే సరస్వతీ పూజ, 21న సహస్ర నామ కుంకుమపూజ, చండీ హోమం, 22న పూర్ణాహుతి నిర్వహించబడతాయని తెలిపారు. 23న శ్రీకనకదుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, కోలాట నృత్యాలతో, భేరి మృదంగాలతో.. వివిధ వేషధారణలతో అమ్మవారి ఊరేగింపు, 11 గంటల నుంచి గుమ్మడపు ఉషాదేవి, సతీస్‌కుమార్ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించబడుతుందని, రాత్రి వి.డ్యాన్స్ అకాడమి వారి జానపద నృత్యప్రదర్శనలు, సోదర గ్రూప్ వారిచే జబ్బర్దస్త్ కామిడిషో, బతుకమ్మ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించటం జరుగుతుందని తెలిపారు. 24వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీదుర్గా పరమేశ్వరి కల్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. ఈ దసరా ఉత్సవాలు, పూజల్లో సత్తుపల్లి పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

అటెన్షన్ ప్లీజ్

దర్జాగా ఇసుక దందా..



ముదిగొండ మండలంలో ఇసుక అక్రమ రవాణా నిత్యం గంటకు మూడు లారీలు, ఆరు ట్రాక్టర్లుగా రయ్యున దూసుకు పోతున్నాయి. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే నాథుడే కరువైయ్యాడు. ఎలాంటి అనుమతులు లేకుండా గంధసిరి, పెద్దమండవ మున్నేరుల నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. దీంతో ప్రధాన ముదిగొండ, న్యూలక్ష్మీపురం, వల్లబి రోడు మోకాళ్ల లోతు గంతలు పడి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. దీంతో ఆర్‌అండ్‌బీ, మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలొస్తున్నాయి. కనీసం ప్రధాన రహదారులపై గుంతలు పడినా, వాటిలో తట్టెడు మట్టిపోసిన పాపానా పోలేదు. పలువురు అధికారులు ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు అరకొర దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారు.

– ముదిగొండ

ప్రశ్నించాల్సిన అధికారి : సంజయ్‌కుమార్, మైనింగ్ ఏడీ, ఖమ్మం
సెల్ నంబర్ : 9603134117